# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

1-4-2025










05

## ఖమ్మం ఈద్గాలో రాజకీయ కలకలం

ఖమ్మం నగరంలోని ఈద్గా మైదానంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రార్థనలు అట్టహాసంగా నిర్వహించాల్సిన వేళ, అనూహ్యంగా రాజకీయం కలిసొచ్చింది. ముస్లిం సముదాయానికి శుభాకాంక్షలు తెలిపేందుకు ముందుగా వచ్చిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు అక్కడ అవమానం ఎదురైంది. కాంగ్రెస్‌కు చెందిన ముస్లిం నాయకులు ప్రకటించిన కొన్ని నిబంధనల నేపథ్యంలో, ఆయన ఈద్గా మైదానం వీడి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



## రాజీవ్ యువ వికాస్ పథకానికి యువత ఆదరణ పెంచాలి

- అర్హులందరికీ అవగాహన కల్పించి దరఖాస్తులను ప్రోత్సహించండి
- నిరుద్యోగ యువతకు అద్భుత అవకాశాలు
- ఏప్రిల్ 14లోపు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోండి
- రుణ మాఫీ, సబ్సిడీలతో ముందుకు రాజీవ్ యువ వికాస్ పథకం
- నిరుద్యోగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

02



# భద్రాద్రికి కళ్యాణ వస్త్రాల శోభ

## రామకళ్యాణానికి చేనేత సౌందర్యం

భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు అఖండంగా సాగుతున్నాయి. ఆలయ ప్రాంగణం భక్తి సుగంధంతో నిండిపోగా, దివ్య కల్యాణానికి ఆరాధ్యమైన వస్త్రాలను సిద్ధం చేయడంలో చేనేత కార్మికులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. సంప్రదాయ వాయిద్యాలు ఆలయ గోపురాలను మిన్నంటేలా మ్రోగుతున్న వేళ, క్రమశిక్షణతో నూలుపోగులు అందించి, ఉత్తమమైన నేత వస్త్రాలను తయారు చేయడంలో నేత కార్మికులు మునిగిపోయారు. ప్రతీ ఏడాదిలానే ఈసారి కూడా పోచంపల్లి నేత కార్మికులు భద్రాచలానికి చేరుకొని, స్వామి వారికి అర్పించేందుకు ప్రత్యేక వస్త్రాలను నిర్మించేందుకు నడుంకట్టారు. ఈ ఆరాధనాత్మక కృషి భద్రాచల రామాలయ మహత్యాన్ని మరింత గొప్పగా చెబుతోంది.

భద్రాచలం - మహా

08



### భద్రాద్రిలో కళ్యాణోత్సవ వేడుకల శోభ

భద్రాచలంలో రామ నవమిని పురస్కరించుకొని నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కోసం వేడుకలు జోరందుకున్నాయి. ఆలయ ప్రాంగణంలో అర్చక వేద ఘోషలు, భక్తుల హారతులతో మారుమ్రోగుతుండగా, ఆ స్వామి వారి కళ్యాణాన్ని మరింత భక్తి పరిమళంగా మార్చేందుకు ప్రత్యేక చేనేత వస్త్రాల తయారీ ప్రక్రియ ప్రారంభమైంది.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి యువత ఆదరణ పెంచాలి

అర్హులందరికీ అవగాహన కల్పించి దరఖాస్తులను ప్రోత్సహించండి

నిరుద్యోగ యువతకు అద్భుత అవకాశాలు

ఏప్రిల్ 14లోపు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోండి

రుణ మాఫీ, సబ్సిడీలతో ముందుకు రాజీవ్ యువ వికాస్ పథకం

నిరుద్యోగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం.. పథకానికి పెద్దఎత్తున అర్హుల దరఖాస్తు అవసరం.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



### రుణ మాఫీ - సబ్సిడీల వివరాలు

రాజీవ్ యువ వికాస్ పథకం కింద నిరుద్యోగ యువతకు బ్యాంకు రుణాలపై ప్రభుత్వం భారీ రాయితీలు కల్పించనుంది.

50,000 లోపు రుణానికి 100% మాఫీ

1,00,000 వరకు రుణానికి 90% రాయితీ

1,00,000 - 2,00,000 మధ్య 80% సబ్సిడీ

2,00,000 - 4,00,000 మధ్య 70% రాయితీ

మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల ద్వారా రుణంగా అందిస్తారు. ఈ పథకం కుటుంబానికి ఒక్కరికే వర్తిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం ?1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో ?2 లక్షల లోపు ఉంటేనే అర్హత కలుగుతుందని తెలిపారు.

**భద్రాద్రి కొత్తగూడెం - మహా:** నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదగడానికి, ఉపాధి అవకాశాలు సృష్టించడానికి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని భారీ స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి నిరుద్యోగ యువకుడికి ఈ పథకం గురించి పూర్తి అవగాహన కల్పించి, వారందరూ దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షతన అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఏప్రిల్ 14, 2025లోపు అర్హులందరూ దరఖాస్తు చేసుకునేలా అన్ని జిల్లాల్లో ప్రత్యేక ప్రచారం చేపట్టాలని భట్టి విక్రమార్క సూచించారు. ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ దరఖాస్తులు చేసినవారి పత్రాలు ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పథకాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయడానికి ఇప్పటికే పత్రిక ప్రకటనలు, గ్రామీణ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. యువతను ఎక్కువ సంఖ్యలో దరఖాస్తుకు ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనారిటీ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అనసూయ, మెప్మా పీడీ రాజేష్, డీఆర్డీఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం సిటి - మహా:** సోమవారం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పర్యటించారు. అందులో భాగంగా అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామం లో జరిగిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలసి పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి మోరంపూడి అప్పారావు తో పాటుగా వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణంలో గాదే సత్యనారాయణ, రూరల్ మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి వెళ్లి పరామర్శించారు. అలానే వేంసూరు మండలం, ధూళ్ల కొత్తూరు గ్రామానికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పలపాటి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమం లో స్థానిక మండల నాయకులతో కలసి పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు



### ఖమ్మంలో కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళా ప్రారంభం

**ఖమ్మం - మహా:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ పెవిలియన్ గ్రౌండ్ వద్ద కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళాను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు ఈరోజు ఘనంగా ప్రారంభించారు. గత 13 సంవత్సరాలుగా మామిడిపండ్ల సాగులో ఆదర్శంగా నిలిచిన రైతు బానోతు లక్ష్మణ్ నాయక్, ఖమ్మం నగర ప్రజలకు స్వచ్ఛమైన, సహజంగా పండిన మామిడిపండ్లను అందిస్తున్నారు. ఈ సీజన్‌లో మామిడిపండ్ల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ, ప్రజలకు అన్ని రకాల మామిడిపండ్లను సకాలంలో అందించేందుకు తాను కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలెపు వెంకటరమణ, ఉద్యాన శాఖ అధికారి, ఇతర ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

### గోపిశెట్టి సుస్మితకు హర్షోత్సాహంతో అభినందనలు

**తల్లాడ - మహా:** తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె గోపిశెట్టి సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు–1 ఫలితాల్లో అర్హత సాధించి విశేష ప్రతిభ కనబర్చారు. ఆమె నిరంతర శ్రమ, పట్టుదలతో చదువులో విశేష ప్రగతి సాధించి, వివిధ పోటీ పరీక్షల్లో అద్భుత విజయాలను అందుకున్నారు. ప్రస్తుతం ఉద్యోగం నిర్వహిస్తూనే గ్రూపు–1 పరీక్షకు సిద్ధమై మరో ఘనతను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత శెట్టి రంగారావు ప్రత్యేకంగా సుస్మితను అభినందించారు. ఆమె కృషికి ప్రణమిల్లుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు.

### మధిరలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క

**మధిర మార్చి 31 మహా:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ముందుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు ఆదిమూలం శ్రీనివాసరావు ఇటీవల గుండెపోటుతో మరణించగా ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నరసింహారావు కుమారుడి వివాహం ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

### ఆకట్టుకున్న కవిసమ్మేళనం- అలరించిన శతక పద్య అవధానం

**సత్తుపల్లి - మహా:** ఉగాది పర్వదిన సందర్భంగా ఆదివారం రాత్రి సత్తుపల్లి శ్రీ గాయత్రి శ్రీ లలితా సమేత జ్ఞాన సరస్వతి ఆలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు వంశీ,పోతురాజుల వేమన శతక అవధానం ఆహూతులను అలరింప చేసాయి.ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో పి.వి.రమణమూర్తి పర్యవేక్షణలో జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవులు సామాజిక అంశాలు నేపథ్యంగా కవితలు,గేయాలు,పద్య రచనలను ఆలపించారు. సమాజంలో పెరుగుతున్న అశాంతి, హింస,చిన్నారులపై హత్యాచారాలు, పర్యావరణం, సంస్కృతి సంప్రదాయాలు, వర్తమాన రాజకీయాలు తదితర అంశాలపై రాసిన కవితలు ఆహూతులను ఆలోచింపచేసాయి.కవి సమ్మేళనంలో చిమ్మపూడి కళ్యాణశర్మ,పి.వి.యస్.మల్లికార్జున రావు, ఆర్వీ.రమణమూర్తి, సత్య సాయిరాం, ఎన్.సి.హెచ్. శేషాచార్యులు, సోమరాజు శివరామ్ ప్రసాద్(రామప్ప),మాదిరాజు మాలతి,అయ్యదేవర శేషగిరిరావు, బి.గీతాకుమారి,రమణారావు,మధుసూదన రాజు తదితరులు తమ కవితా పఠనం చేసారు.

### సత్తుపల్లిలో రంజాన్ వేడుకలు

**సత్తుపల్లి - మహా:** సత్తుపల్లి పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలుసుకుని, పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్. రాష్ట్ర యువ నాయకుడు తుమ్మల యుగంధర్ తో కలిసి రంజాన్ ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్టా రాగమయి మాట్లాడుతూ, ముస్లిం సోదరులకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర మంత్రులు బట్టి, తుమ్మల, పొంగులేటి సహకారంతో ముస్లిం పెద్దలు సూచించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

FOLLOW: @ANNTELUGU
1-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# ఘనంగా రంజాన్ వేడుకలు



కూసుమంచి


కూసుమంచి


బోనకల్


అశ్వారావుపేట


కూసుమంచి


నేలకొండపల్లి


ఇల్లెందు


ఇల్లెందు


టేకులపల్లి


ఖమ్మం


సత్తుపల్లి


మధిర


మధిర





మహా పత్రిక
ANN తెలుగు



# పత్తి రైతులకు కొత్త భారం

## విత్తన ధరల పెంపుతో పత్తి సాగుపై ప్రభావం

## ఖమ్మం రైతులకు రూ. 5 కోట్ల నష్టం



**ఖమ్మం - మహా:** పత్తి రైతులకు మరోసారి కేంద్ర ప్రభుత్వం చేదు అనుభవాన్ని అందించింది. ఇప్పటికే మార్కెట్‌లో తగిన ధరలు దక్కక తీవ్రంగా నష్టపోతున్న రైతులకు, బీటీ–2 పత్తి విత్తన ధర పెంపు మరింత గుదిబండిగా మారింది. రూ. 864 నుండి రూ. 901కి పెంచిన విత్తన ధర వల్ల ఒక్కో ప్యాకెట్‌పై రూ. 37 అదనపు భారం పడనుంది. ఖమ్మం జిల్లాలోనే 5 లక్షల ఎకరాల్లో పత్తి సాగుతో ఉన్న రైతులకు రూ. 5 కోట్లకు పైగా అదనపు ఖర్చు అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా కోటి ప్యాకెట్లకు రూ. 74 కోట్ల భారం మోసే పరిస్థితి. గత ఐదేండ్లలో వరుసగా కేంద్రం ధరలను పెంచుతూ ఒక్కో ప్యాకెట్‌పై రూ. 171 మేర అదనపు భారాన్ని మోపింది. విత్తన ఖర్చు, ఎరువుల ధరల పెరుగుదల, తక్కువ మద్దతు ధరలతో రైతుల పరిస్థితి మరింత దిగజారిపోతోంది.

### రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న భారం

తెలంగాణలో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగనుంది. ప్రతి ఎకరానికి రెండు ప్యాకెట్ల చొప్పున లెక్కిస్తే, మొత్తం కోటి విత్తన ప్యాకెట్లు అవసరమవుతాయి. తాజా ధర పెంపుతో 2 కోట్ల ప్యాకెట్ల కొనుగోలుకు రైతులకు రూ. 74 కోట్ల అదనపు భారం పడనుంది.

### పత్తి రైతులకు కేంద్రం మరొక దెబ్బ

దేశవ్యాప్తంగా పత్తి రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. విత్తన ధరల పెంపుతోపాటు ఎరువులు, పురుగుమందుల ధరల పెరుగుదల రైతులపై భారాన్ని మోపుతోంది. ఇప్పటికే మార్కెట్‌లో సరైన మద్దతు ధర దక్కని పరిస్థితిలో, విత్తన ధరలు పెరగడం రైతుల పరిస్థితిని మరింత దిగజారుస్తోంది.

### ఐదేండ్లలో పెరిగిన విత్తన ధర

గత ఐదేండ్లుగా కేంద్ర ప్రభుత్వం బీటీ–2 పత్తి విత్తన ధరలను క్రమంగా పెంచుతూ వస్తోంది. ఈసారి పెంపుతో కలిపి ఒక్కో ప్యాకెట్‌పై రూ. 171 అదనపు భారం పడింది. రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు లేకుండా ధరలను పెంచడం వ్యవసాయాన్ని మరింత భారంగా మారుస్తోంది. రైతులు కేంద్ర ప్రభుత్వాన్ని వెంటనే ఈ నిర్ణయాన్ని సమీక్షించాల్సిందిగా కోరుతున్నారు. రైతుల నష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం సబ్సిడీ విధానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, రైతుల ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గమనించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### ఖమ్మం జిల్లాకు భారీ భారం

ఖమ్మం జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతోంది. ప్రతి ఎకరానికి రెండు ప్యాకెట్ల చొప్పున 11 లక్షల విత్తన ప్యాకెట్ల అవసరం ఉంటుంది. తాజా పెంపుతో ఈ జిల్లాలోని రైతులపై రూ. 5 కోట్ల అదనపు ఖర్చు పడనుంది. పెట్టుబడులు పెరిగిపోతుండటంతో, పత్తి సాగును కొనసాగించాలా, వద్దా అనే దశలోకి రైతులు వెళ్తున్నారు.

# టేకులగూడెంలో పర్యటించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలో టేకులగూడెంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సోమవారం పర్యటించారు. టేకులగూడెంలో ధ్వజ స్తంభ ప్రతిష్టకార్యక్రమానికి రావాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆహ్వానం మేరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ గ్రామానికి వచ్చి వేడుకలో పాల్గన్నారు. గుమ్మడి నర్సయ్య స్వగృహంలో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు సేమియాను సేవించారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభ కాంక్షలు తెలిపారు. టేకులగూడెం గ్రామాభివృద్ధికి తాను తోడ్పాడు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



## ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టీజేఎఫ్ కృతజ్ఞతలు



**ఖమ్మం, మార్చి 31, మహా:** గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే పాస్ లేక జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని, జర్నలిస్టుల రైల్వే పాస్ పై రాజ్యసభలో ప్రస్తావించి రైల్వే పాస్ ఇప్పించే లాగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్ పై ప్రస్తావించి జర్నలిస్టు పక్షాన గొంతు ఎత్తినందుకు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. 2018 నుండి రైల్వే పాస్ లోని 50% రాయితీని రద్దు చేసిందని, తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీఎస్ చక్రవర్తి తదితర జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కమిటీ, నగర కమిటీ పాల్గొన్నారు.

## మందిరంలో చెన్నై భక్తులు కచేరీ



**నేలకొండపల్లి, మార్చి 31 మహా:** స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో చెన్నై కు చెందిన రామదాసు భక్తులు కచేరీ నిర్వహించారు. చెన్నై కు చెందిన 15 మంది భక్తులు సందర్శించారు. రామదాసు వాడిన బావిని పరిశీలించారు. ఆడిటోరియంలోని చిత్రాలు ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. తొలుత రామదాసు విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. మందిరంలో కచేరీ ని చేపట్టారు. రామదాసు కీర్తనలను ఆలపించారు. ఈ సందర్భంగా భక్త బృందం ప్రతినిధులు మాట్లాడారు... దేశంలోని అన్ని రామదాసు మందిరాలను సందర్శించి కచేరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తరామదాసు జన్మస్థలంలో భజనలు చేయటం మా అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడి పవిత్రమైన వాతావారణం భక్తి భావాన్ని మరింత పెంచుతుందని అన్నారు. భక్తరామదాసు రచనలు ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించేలా ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంతంలో జన్మించిన వారంతా అదృష్టవంతులు అన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం పూజారి సామిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి



**మహా భద్రాచలం:** విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రవీందర్, రామ్ చరణ్ అధ్యక్షతన నిర్వహించగా, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు శివ ప్రశాంత్, భూపేందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్భందాన్ని , అహంకారన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు.

## హీరో రోషన్‌ను అభినంధించిన టిపిసిసి సభ్యులు బుడగం



**మహా భద్రాచలం:** భద్రాచలం నివాసి హీరో రోషన్ చలనచిత్ర రంగంలో వడివడిగా అడుగులేస్తూ అనేక చిత్రాల్లో నటించి తాజాగా హీరో నాని నిర్మించిన "కోర్టు" సినిమా ద్వారా హీరోగా అరంగ్రేటం చేసి హిట్ కొట్టడం భద్రాద్రికి గర్వకారణం అని టీ పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని తన ఆఫీసుకి ఆహ్వానించి సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వరసగా నాలుగు ఉద్యోగాలు సాధించిన సింధు



**నేలకొండపల్లి, మార్చి 31 మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంద్రాజుపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి సింధు వరసగా నాలుగు ఉద్యోగ అవకాశాలు సాధించింది. తాజాగా గ్రూపు-1 లో మల్టీజోన్ లో మహిళా కోటా లో 64 వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 176 వ ర్యాంకు ను సాధించారు. ' గతంలో 2016 లోనే గ్రూపు-2 లో ఎంపీవో గా, గ్రూపు-3 లో సీనియర్ అకౌంటెంట్ కొలువులు సాధించింది. ప్రస్తుతం ఖమ్మం మున్సిపల్ వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## కార్పొరేట్ సంస్థల దాహం తీర్చేందుకే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం




**ఇల్లెందు - మహా:** హైదరాబాద్ విశ్వవిద్యా లయంలో కార్పొరేట్ సంస్థల దాహం తీర్చేందుకే హెచ్ సి యూ భూముల వేలం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ అన్నారు.సోమవారం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో పి డి యస్ యూ ముఖ్యుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయం లో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పుతోందని తక్షణమే హెచ్ సి యూ భూముల వేలం వేయడాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.సాయి,ఎ.పార్థసారథి, గంగాధర గణేష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం తో నిరుద్యోగులకు ఉపాధి



**ఇల్లెందు - మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం తో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పొందుతారని కాంగ్రెస్ బి సీ బ్లాక్ మాజీ అధ్యక్షులు వేణు గోపాల్ పేర్కొన్నారు.ఒక లక్ష నుండి నాలుగు లక్షల వరకు బి సీ,ఎస్ టి ఎస్ సీ మైనారిటీ వర్గాల యువకులకు ఆయా కార్పొరేషన్ ల ద్వారా అందిస్తుందని అన్నారు. నిరుద్యోగులు వారి కాళ్ల మీద వారు నిలబడేందుకు ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు.55 సంవత్సరాల లోపు వున్న వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నాగభూషణం దంపతులను పరామర్శించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆయన సతీమణి యాదమ్మ ప్రయాణిస్తున్న కారు ఖమ్మం నూతన కలెక్టరేట్ వద్ద రోడ్డు పై ఒక్కసారిగా గేదె అడ్డుగా రావడం తో కారు అదుపుతప్పి జరిగిన ప్రమాదం లో నాగభూషణం దంపతులు ఇద్దరికి స్వల్పంగా గాయాలు కాగా సోమవారం నాడు జిల్లా పర్యటన లో ఉన్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేరుగా ఖమ్మం కార్పొరేషన్, మధురానగర్ కాలనీలోని నాగభూషణం నివాసానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించి, త్వరగా కోలుకోవాలిని ఆకాంక్షించారు. కుమారులు వెంకట్, వలరాజు లతో పాటు తాళ్లూరి జీవన్ కుమార్, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, గొల్లపూడి హరికృష్ణ, మొర్రిమెకల కోటయ్య, చిత్తారు ఇందుమతి, భూక్య అశోక్, బానోత్ బాలాజీ, షేక్ మీరా, యువజన నాయకులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం ఈద్గాలో రాజకీయ కలకలం

## రంజాన్ వేడుకల్లో మాజీ మంత్రి అవమానం

### ఈద్గా వివాదం .. ముస్లిం నేతల కీలక ప్రకటన

**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరంలోని ఈద్గా మైదానంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రార్థనలు అట్టహాసంగా నిర్వహించాల్సిన వేళ, అనూహ్యంగా రాజకీయం కలిసొచ్చింది. ముస్లిం సముదాయానికి శుభాకాంక్షలు తెలిపేందుకు ముందుగా వచ్చిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు అక్కడ అవమానం ఎదురైంది. కాంగ్రెస్‌కు చెందిన ముస్లిం నాయకులు ప్రకటించిన కొన్ని నిబంధనల నేపథ్యంలో, ఆయన ఈద్గా మైదానం వీడి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై భిన్న వర్గాల నుంచి వేర్వేరు వ్యాఖ్యలు వ్యక్తమవుతుండగా, అధికార, ప్రతిపక్ష నేతల మాటల తూటాలు నడుస్తున్నాయి. మతపరమైన వేడుకల్లో రాజకీయ కలయిక ఎంతవరకు సమంజసం? మైనార్టీల పట్ల ప్రభుత్వ విధానాలు ఎలా ఉన్నాయి? ఈ ఘటన తెలంగాణ రాజకీయాలలో ఎలాంటి ప్రభావం చూపనుంది? వంటి అంశాలపై సుదీర్ఘ చర్చ మొదలైంది. ఖమ్మం నగరంలోని ప్రసిద్ధ ఈద్గా మైదానంలో రంజాన్ పర్వదిన ప్రార్థనలు అట్టహాసంగా జరగాల్సిన వేళ, ఊహించని విధంగా రాజకీయ వివాదం చెలరేగింది. రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ కుమార్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపేందుకు ముందుగా ఈద్గా మైదానానికి వచ్చారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలో కూర్చున్నారు. అయితే, ఈ వేడుకల్లో కాంగ్రెస్‌కు చెందిన మైనార్టీ నాయకుడు మైక్ ద్వారా సంచలన ప్రకటన చేశారు. “ఈద్గా మైదానం ముస్లిం సముదాయం కోసం మాత్రమే. నాన్-ముస్లింలు ఎవ్వరూ ప్రవేశించరాదని నిర్ణయం తీసుకున్నాం. వారి కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశాం” అని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రకటనతో అజయ్ కుమార్ వ్యతిరేక వర్గీయుల హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో పువ్వాడ అజయ్ అక్కడి నుంచి లేచి వెళ్లిపోయారు. అయితే, వెళ్లిపోతూ ఆయన “ఈద్గా భవనాన్ని మంజూరు చేయించినది తానే. దీన్ని ముస్లిం సోదరులు మరిచిపోకూడదు” అంటూ వ్యాఖ్యానించారు. ఈ పరిణామంపై తెలంగాణలోని రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చ మొదలైంది. ముస్లిం మైనార్టీ నాయకుల తీరుపై బీఆర్ఎస్ వర్గాలు మండిపడుతుండగా, కాంగ్రెస్ నేతలు తమ వైఖరిని సమర్థించుకుంటున్నారు.

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందన

ఈ వివాదం నేపథ్యంలో ఖమ్మం ఎమ్మెల్యే, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. “ముస్లింలకు కాంగ్రెస్ ఎప్పుడూ మద్దతుగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని, కాంగ్రెస్ మాత్రం వారి హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతుందని” ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదంతో ఖమ్మం రాజకీయ వాతావరణం వేడెక్కింది. రానున్న లోకసభ ఎన్నికల్లో ఈ ఘటన ప్రభావం చూపుతుందా? ముస్లిం ఓటర్ల మద్దతు ఎవరికి వెళ్తుంది? వంటి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. త్వరలోనే ఈ వివాదంపై మరిన్ని ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది.

## జర్నలిస్ట్ రంజాన్ అలీ ఇంట్లో ఘనంగా రంజాన్ వేడుకలు

**కూసుమంచి, మార్చి 31, మహా:** కూసుమంచి మండలంలోని ఆంధ్రప్రభ పత్రికలో జర్నలిస్ట్ గా పనిచేస్తున్న మహ్మద్ రంజాన్ అలీ ఇంట్లో సోమవారం రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు కూసుమంచి లో పలువురు ముస్లిం సోదరుల ఇళ్లకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వారి ఇంటికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థలు చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంటికి వెళ్ళి రంజాన్ అలీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



మహా పత్రిక
ANN తెలుగు



# నీరుగారిన ఆదరణ!

## ఖమ్మం జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ అప్లికేషన్లలో పెండింగ్ ముప్పు

## ఫీజుల అసమానతలతో అసంతృప్తి!.. ప్రభుత్వ స్కీమ్‌కు ప్రజల నిరాసక్తత

### ఎల్‌ఆర్‌ఎస్ ఎందుకు ముందుకు సాగడం లేదు?.. ఖమ్మం జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ గణాంకాలు

**ఖమ్మం - మహా:** తెలంగాణ ప్రభుత్వం 2020లో అక్రమ లే-అవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్‌ఆర్‌ఎస్) ప్రక్రియను ప్రవేశపెట్టింది. లక్ష్యమైతే స్పష్టమే భూమి సంబంధిత వివాదాలను నివారించి, పట్టణ, గ్రామీణ అభివృద్ధిని నిర్దేశించడమే. కానీ, వాస్తవిక పరిస్థితులు మాత్రం అక్షరాలా భిన్నంగా మారాయి. ఖమ్మం జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ పథకానికి ప్రజలు ఆశించిన స్థాయిలో స్పందించకపోవడంతో, అనేక దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయి. పథకం ప్రకారం మార్చి నెలాఖరుకల్లా ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంది. అయితే అనేక సమస్యలు, అసమంజసతలు కారణంగా ఇది సాధ్యం కానట్లు కనిపిస్తోంది. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు భారీ ఫీజులు, భూ చార్జీల అసమానతలు, రెవెన్యూ గ్రామం, కాలనీల పేర్ల గందరగోళం, ప్రాసెసింగ్ ఆలస్యం, అస్పష్టమైన నిబంధనలు. ఈ సమస్యలతో ప్రజలు వెనుకడుగేస్తుండగా, ప్రభుత్వం తాత్కాలికంగా కొన్ని సవరణలు చేసి 25% రాయితీ ప్రకటించినా పెద్దగా ఉపయోగం కాలేదు. ఇప్పటివరకు చాలా మంది దరఖాస్తుదారులు స్పందించకపోవడంతో, లక్షలాది ఆదాయం వచ్చే అవకాశాన్ని ప్రభుత్వం కోల్పోతుందా? ఈ పథకం ఎందుకు ముందుకు సాగడం లేదు? ప్రజల్లో అసంతృప్తి ఏమిటి? వీటన్నింటిని ఈ కథనంలో విశ్లేషిద్దాం. 2020లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్‌ఆర్‌ఎస్ పథకానికి ఖమ్మం జిల్లాలో వేలాదిగా దరఖాస్తులు వచ్చాయి. కానీ, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తిగా ప్రాసెస్ అయినవి చాలా తక్కువ. అధికారుల లెక్కల ప్రకారం, మొత్తం 65,074 దరఖాస్తులు దాఖలయ్యాయి. కానీ, ఇప్పటి వరకు కేవలం 8,697 మాత్రమే పూర్తిగా ఆమోదం పొందాయి. మిగిలినవి వివిధ కారణాల వల్ల పెండింగ్‌లోనే ఉన్నాయి. రిజెక్ట్ అయిన దరఖాస్తుల పెరుగుదల అధికారుల తాజా లెక్కల ప్రకారం, 12,028 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. అనేక దరఖాస్తుల్లో సరైన ఆధారాలు లేవని అధికారులు చెబుతున్నారు. వివాదాస్పద భూములు కొన్ని భూములు కోర్టు కేసుల్లో ఉండగా, మరికొన్ని ప్రభుత్వ ఖాతాలో ఉన్నాయని తేలింది. రెవెన్యూ గ్రామం కాలనీ పేర్ల తేడా దరఖాస్తుదారుల సూచించిన గ్రామ, కాలనీ పేర్లు రెవెన్యూ రికార్డులతో సరిపోలకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఫీజులు చెల్లించినా వెంటనే ప్రోసీడింగ్ ఇవ్వడం లేదని దరఖాస్తుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం 10 రోజుల వ్యవధిలో అనుమతులు ఇస్తామని పేర్కొన్నా, అనేక ప్రాంతాల్లో నెలల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడం, అవ్యాఖ్యమైన విధానాలు అవరోధంగా మారుతున్నాయి. ఫీజులు అసమానంగా ఉండటం ప్రధాన సమస్యగా మారింది.

### ప్రభుత్వానికి ఆదాయ నష్టం

**ఈ పథకం ద్వారా ఖమ్మం జిల్లాలో ?48,360 కోట్ల ఆదాయం సమకూరినప్పటికీ, అనేక మంది దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. ఫీజుల విషయంలో అనేక మంది అసంతృప్తితో వెనుకడుగు వేస్తున్నారు. ముఖ్యంగా జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో భూముల కొనుగోలు విలువ, లే-అవుట్ రెగ్యులరైజేషన్**

### నిష్కర్ష - పరిష్కారం ఏంటీ?

- **ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలంటే కిందివాటిని పరిగణనలోకి తీసుకోవాలిలి రిజిస్ట్రేషన్ శాఖలో స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి.**
- **రెవెన్యూ గ్రామాలు, కాలనీల మధ్య పేర్ల గందరగోళాన్ని తొలగించాలి.**
- **ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు వ్యవస్థను మళ్లీ సమీక్షించి ప్రజలకు సులభతరం చేయాలి.**
- **10 రోజుల వ్యవధిలో అనుమతులను ఖచ్చితంగా మంజూరు చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలి. పెండింగ్ దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక బృందాలను నియమించాలి.**
- **ఎల్‌ఆర్‌ఎస్ పథకం విజయవంతం అయితే, అక్రమ లే-అవుట్ల సమస్యను పరిష్కరిం చడంతో పాటు, ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం సమకూరుతుంది. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుంటే, పథకానికి అర్హత కలిగిన వేలాదిమంది ప్రజలు ప్రయోజనం పొందగలరు. లేనిపక్షంలో, ప్రజల్లో నమ్మకం కోల్పోయే ప్రమాదం తప్పదు!**

# పేదలకు కేంద్రం భరోసా

## రేషన్ బియ్యానికి రూ.10 మాత్రమే రాష్ట్ర ఖర్చు

## భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు



**ఖమ్మం , మార్చి 31.మహా:** రాష్ట్రంలో పేదలకు రేషన్ షాపుల ద్వారా అందించే సన్న బియ్యం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సరఫరా అవుతోందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. బియ్యం సేకరణ నుండి రవాణా వరకు అన్ని ఖర్చులను కేంద్రం భరిస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు చేయడం గర్హనీయమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బియ్యం పంపిణీలో చేసే వ్యయం కేవలం రూ. 10 మాత్రమేనని, మిగతా రూ. 40 మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించుతోందని ఆయన వివరించారు. రైతుల వద్దనుంచి బియ్యం కొనుగోలు, సంచుల తయారీ, కూలీల వేతనం, రవాణా తదితర వ్యయాలన్నింటిని కేంద్రం నేరుగా భరిస్తుందని స్పష్టం చేశారు. అంతేగాక, ఈ సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకు వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వమే భరణ చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశాలను గోప్యంగా ఉంచి, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం భారం మోయాలని ప్రజలకు తెలియజేయడం అసత్య ప్రచారం అని ఆరోపించారు. నిజాలు వెలుగులోకి వస్తే ప్రజలు తమ మద్దతును ఎవరికి ఇవ్వాలో అర్థం చేసుకుంటారని కోటేశ్వరరావు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఇదే విధంగా కేంద్రం సహకారం అందిస్తుందని, తెలంగాణ ప్రజలు కూడా నిజాలను గ్రహించి కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలో గల సూర్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ బిచ్చా ఇటీవలఖ గుండెపోటుతో మరణించగా వైరా ఎమెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారము కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దల అద్వర్యం లో బాధిత కుటుంబానికి 50 కెజిల బియాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు బానోత్ రాందాస్ నాయక్ ,యువజన కాంగ్రెస్ నాయకులు చాందావత్ వినోద్ నాయక్, చందావత్ శంకర్ నాయక్ ,లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు అంగోత్ రవి ఠాగూర్ నాయక్ ,గూగులోతు శీను నాయక్ ,బానోతు దాస్య, భీముడు, హరిలాల్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోటమైసమ్మతల్లి బ్రహ్మోత్సవాలు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయంలో సోమవారం దేవదాయశాఖ ఆధ్వర్యంలో పవిత్ర బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. వందలాది మంది భక్తుల తరలి వచ్చిన ఈ వేడుకలను మంగళతోరణం, ఆఖండ దీపాస్థాపనంతో వేదపండితులు ప్రారంభించారు. ఆలయం చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు%-% డాక్టర్ విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, అమృత మహామృతుంజయ పాశుపతి హెూమం ను నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇల్లందు మార్గదరిని విద్యా సంస్థల యాజమాన్యం, ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ కరవెండి వేణుగోపాల్ గుప్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం ను జిల్లా ఎండోమెంట్ సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి, ఈవో కే.వేణుగోపాలచార్యులు ప్రారంభించారు.



# స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం

- 24 సంవత్సరాల తర్వాత కలిసిన క్లాస్ మెంట్స్
- జీళ్ళచెరువులో ఘనంగా పూర్వ విద్యార్థుల మధుర జ్ఞాపక సమ్మేళనం
- ఆటపాటలతో మురిసిపోయిన పూర్వ విద్యార్థులు
- హృదయాన్ని తడిపిన వీడ్కోలు

**కూసుమంచి, మార్చి 31, మహా:** పాతికేళ్ల కిందట బడిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాతకేళ్ళ తర్వాత మళ్లీ ఒక వేదికద్వారా కలిశారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో చదువుకున్న 2000-2001 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను సోమవారం జీళ్ళచెర్వు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పదో తరగతి పూర్తయ్యాక ఎవరి దారిలో వారు వెళ్లారు. కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా, మరి కొందరు వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 2000-2001 బ్యాచ్ కి చెందిన విద్యార్థి ఐ.నరేష్, కృష్ణకుమారి, రాజీవ్, శ్రీనివాసరావు, వీరభద్రం, వీర రాఘవులు, రాంగోపాల్, వెంకటేశ్వర్లు, అనిత, సరస్వతి, విక్రమ్, దేవేందర్, సైదులు మరి కొంతమంది స్నేహితుల సహకారంతో తమ బాల్య మిత్రులు ఇప్పుడు ఎక్కడెక్కడ ఉన్నారో కొంతమంది వివరాలు సేకరించి వారికి వర్తమానం పంపి సోమవారం జీళ్ళచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు విద్యార్థులు ఎంతగానో కృషి చేశారు. తమ సహ విద్యార్థిని కృష్ణకుమారి, రాజీవ్ నుంచి పిలుపు అందుకున్న అప్పటి విద్యార్థినీ, విద్యార్థులంతా ఎంతో ఆనందంతో తమకు జీవితంలో వచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి 25 వసంతాల నిరీక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులందరికీ ఒకరికొకరు తమ పేర్లను పరిచయం చేసుకుని, 25 సంవత్సరాల క్రితం తమతో చదివిన విద్యార్థులను పోల్చుకొని గుర్తుపట్టి మధురానుభూతిని, అమితా ఆనందాన్ని పొందారు. ఆనాటి రోజుల గురించి ఒక్కొక్కరుగా వారికున్న జ్ఞాపకాలను స్టేజిపై తమ మిత్రులతో పంచుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 25 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. 4 గురు స్నేహితులు ఫారన్,అమెరికా, ఆస్ట్రేలియా లో స్థిరపడ్డారు. మరి కొందరు హైదరాబాదు నుండి వచ్చారు. ఆత్మీయ పలకరింపులు, ఆ లింగనాల నడుమ నాటి చిలిపి,అల్లరిచేష్టలు, మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. బాగానే బాగుండు అంటూ చర్చించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన రాజయ్య,, సీతారాములు, వీరస్వామి, సుజాత, అనిత,లలిత, పద్మ, శ్రీనివాసరావు గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను బహుకరించారు. నాడు చెప్పిన చదువులతోనే తాము ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఓకే చెంతకు చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ మళ్లీ కలుద్దాం అంటూ సెల్ఫీలు ఫోటోలు తీసుకుంటూ రోజంతా సందడిగా గడిపారు. మళ్లీ ఇలాంటి రోజు రావాలని కోరుకుంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. మధుర జ్ఞాపకాలు మూటగట్టుకుని సాయంత్రం తిరుగుపైనమయ్యారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవంతం చేసిన తమ సహా విద్యార్థి ను లను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఈ వీరబాబు, గోపయ్య, ఎన్ సత్యనారాయణ, రాంబాబు, చంద్రశేఖర్, రంగయ్య, వెంకన్న, డి సైదులు, కనకదుర్గ, సునీత, ఉపేంద్రమ్మ, శైలజ, సంధ్య, భరత్, అప్పారావు, సుధాకర్, టి నరేష్, ఎన్. వీరబాబుతదితరులు పాల్గొన్నారు.

## పండగపూట విషాదం.. తండ్రి,కొడుకు మృతి



**బోనకల్, మహా:** మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో రంజాన్ పండగ రోజున విషాద ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే ఆళ్లపాడు గ్రామంలోని పఠాన్ యూసుఫ్ ఖాన్(60) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు, అతని మానసిక ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు అతన్ని నిరంతరం బయటకు వెళ్ళనివ్వకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు,సోమవారం రంజాన్ పండుగ కావడంతో కుటుంబ సభ్యులు మసీదుకు వెళ్లి వచ్చి ఇంట్లో ఉండడంతో వారి ఇంటి పక్కనే గల ఉరచెరువులోకి యూసఫ్ ఖాన్ ప్రమాదవశాత్తూ చెరువులోకి దిగాడు, ఆయనను కాపాడేందుకు వెళ్లిన కుమారుడు పఠాన్ కరిముల్లా ఖాన్ కూడా ఈత రాకపోవడంతో తన తండ్రితో పాటే నీటిలో మునిగిపోయాడు.పండుగ రోజే ఒకే ఇంట్లో తండ్రి కొడుకు మృతి చెందడంతో ఆల్లపాడు గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి,రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నల్లబ్యాడ్జీలతో ముస్లింలు ప్రార్ధనలు



**కారేపల్లి, మహా:** వక్ఫ్ బోర్డును కేంద్రం ప్రభుత్వం నిర్వర్యం చేసే విధంగా వక్ఫ్ చట్టం సవరణచేయాటాన్ని నిరసిస్తూ సోమవారం రంజాన్ ప్రార్ధనలు సందర్భంగా ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కారేపల్లిలో ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి ఈద్గ్ వద్ద జరిగిన ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ముస్లింల మత, దాధృత్వ ఆస్తుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన వక్ఫ్ బోర్డులో ముస్లింమేతర వ్యక్తుల పెత్తనంను అనుమతి సహేతుకం కాదన్నారు. వక్ఫ్ అస్తులను ప్రభుత్వ భూములుగా చూపే కుట్రలో భాగమే కేంద్రం అమోదించిన వక్ఫ్ సవరణ బిల్లు అని అన్నారు. ముస్లిం, ఇతర మతాల మధ్య తీవ్ర ఆగాధం నెలకొల్పటానికి చేస్తున్న కుట్రను ప్రతి ఒక్కరు గమనించి సామరస్యంతో మెలగాలని కోరారు.

### ఈద్గా వద్ద సాముహిక ప్రార్ధనలు

రంజాన్ సందర్భంగా కారేపల్లి మండలంలో ముస్లింలు కారేపల్లి ఈద్గా, జామే మసీద్‌ల వద్ద సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం తమ పూర్వికుల ఆత్మ శాంతి కలగాలని, ముస్లిం స్మశాన వాటిక(ఖబరస్తాన్) కు వెళ్లి ప్రార్ధించారు. రంజాన్ రోజున పేదలకు దానం చేస్తే అధిక ఫలం వస్తుందని, ఆదానాలు ద్కెనసన్నిధికి చేరుతాయని ముస్లిం విశ్వాసం. దీంతో తమకు స్థాయి కి తగిన దానాలు చేశారు. ముస్లిం సోదరులను ఎస్సై ఎన్.రాజారాం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెల్పినవారిలో కాంగ్రెస్‌నాయకులు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, మల్లెల నాగేశ్వరరావు, డాక్టర్ పొలగాని శ్రీనివాస్ ఉన్నారు. ఈకార్యక్రమంలో జామేమసీద్ అధ్యక్షులు మున్నీరుద్దీన్, ఉపాధ్యక్షులు ఎస్‌కె.షఫీ, ప్రధానకార్యదర్శి ఎండీ.యాకూబ్‌అలీ, కోశాధికారి ఎస్‌కె.సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# తెరచిన భక్తి మకుటం

## భద్రాద్రి కళ్యాణ వస్త్రాల శోభ

## రామకళ్యాణానికి చేనేత సౌందర్యం

## భద్రాద్రి వేడుకకు ప్రత్యేక వస్త్రాలు

## భద్రాచలంలో కళాత్మకంగా నేత వస్త్రాల తయారీ

## భద్రాచల శ్రీరాముని కళ్యాణానికి ప్రత్యేక వస్త్రాలు

**భద్రాచలం - మహా:** భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు అఖండంగా సాగుతున్నాయి. ఆలయ ప్రాంగణం భక్తి సుగంధంతో నిండిపోగా, దివ్య కల్యాణానికి ఆరాధ్యమైన వస్త్రాలను సిద్ధం చేయడంలో చేనేత కార్మికులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. సంప్రదాయ వాయిద్యాలు ఆలయ గోపురాలను మిన్నంటేలా మ్రోగుతున్న వేళ, క్రమశిక్షణతో నూలుపోగులు అందించి, ఉత్తమమైన నేత వస్త్రాలను తయారు చేయడంలో నేత కార్మికులు మునిగిపోయారు. ప్రతీ ఏడాదిలానే ఈసారి కూడా పోచంపల్లి నేత కార్మికులు భద్రాచలానికి చేరుకొని, స్వామి వారికి అర్పించేందుకు ప్రత్యేక వస్త్రాలను నిర్మించేందుకు నడుంకట్టారు. ఈ ఆరాధనాత్మక కృషి భద్రాచల రామాలయ మహత్యాన్ని మరింత గొప్పగా చెబుతోంది. భద్రాచలంలో రామ నవమిని పురస్కరించుకొని నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కోసం వేడుకలు జోరందుకున్నాయి. ఆలయ ప్రాంగణంలో అర్చక వేద ఘోషలు, భక్తుల హారతులతో మారుమ్రోగుతుండగా, ఆ స్వామి వారి కళ్యాణాన్ని మరింత భక్తి పరిమళంగా మార్చేందుకు ప్రత్యేక చేనేత వస్త్రాల తయారీ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మహోత్సవానికి వినియోగించేందుకు పోచంపల్లి నుంచి ప్రతిష్ఠాత్మకమైన నేత వస్త్ర కార్మికులు భద్రాచలానికి వచ్చి, సంప్రదాయ నూలుపోగులతో పట్టు వస్త్రాలను సిద్ధం చేస్తున్నారు. వీరు స్వామివారికి, అమ్మవారికి, లక్ష్మణ స్వామికి, ఆంజనేయ స్వామికి ప్రత్యేకంగా తగిన విధంగా వస్త్రాలను అల్లుతున్నారు. ఇందుకోసం 4,800 పోగుల శ్రేష్ఠమైన ఐదు రంగుల పట్టుదారాలను ఉపయోగిస్తున్నారు. ప్రత్యేకంగా అమ్మవారికి నాజూకైన పట్టు చీరలు, రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వాములకు ఆరు పట్టుపంచలు, కండువాలు సిద్ధం చేస్తున్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని తెలంగాణ పద్మశాలి సంఘ కార్యదర్శి ఎస్.ఎస్.జయరాజ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రతి ఏడాదిలానే, ఈ సంవత్సరం కూడా నైపుణ్యం కలిగిన నేత కార్మికులను భద్రాచలానికి పంపించి, స్వామివారి ఆరాధనలో భాగంగా ఈ వస్త్రాలను అంకితం చేయిస్తున్నారు. వారి శ్రమ ఫలితంగా అద్భుతమైన నేత వస్త్రాలు ఆలయానికి అందించబడి, భక్తుల కళ్లను మిరుమిట్లు గొలిపేలా ముస్తాబవుతాయి.

### ఆలయ అధికారుల అభినందన - సంప్రదాయ సేవకు గుర్తింపు

ఈ కార్యక్రమానికి భద్రాద్రి ఆలయ ఈవో రమాదేవి పూజలు చేసి, చేనేత వస్త్రాల తయారీకి శ్రీకారం చుట్టారు. ఆలయానికి అంకితమైన నేత వస్త్ర సంప్రదాయాన్ని భద్రపరచడంలో ఈ కృషి అపూర్వమైనది. ప్రతి పొరలోనూ భక్తి నురుగుతున్న ఈ నూలుపోగులు భద్రాద్రి కళ్యాణ వైభవాన్ని మరింత పెంచుతాయని ఆలయ అధికారులు వ్యాఖ్యానించారు.





### సాంప్రదాయ సేవలో నేతకార్మికుల అంకితభావం

నేత కార్మికులందరూ తమ నైపుణ్యాన్ని ధారపోసి, ఒక్కో పోగును అల్లినట్లుగా ఒక్కో భక్తిభావాన్ని నేస్తున్నారు. వారి చేతుల్లో నుంచి వెలువడే ప్రతి వస్త్రం రాములవారి కళ్యాణానికి అంకితంగా రూపొందుతోంది. ఈ నూలుపోగుల వెనుక వారి శ్రమ, నిబద్ధత, భక్తిశ్రద్ధ మిళితమై భద్రాచలం రామాలయ మహత్యాన్ని మరింతగా చాటిస్తోంది.